క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కును మృతురాలి బంధువులకు అందజేస్తున్న హనిమిరెడ్డి, తదితరులు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామానికి చెందిన అమర నాగరాజకుమారి ఆరు మాసాల కింద అనారోగ్యం కారణంగా మృతిచెందింది. ఈమేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5. 20 లక్షల చెక్కును నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి మంగళవారం నాగరాజకుమారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య, మాజీ ఎంపీపీ అన్నెం అంజిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు వేటపాలెంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

వేటపాలెం: వేటపాలెం గ్రామంలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నబజార్, పంచాయతీ రోడ్డు, లైబ్రరీ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, గడియార స్తంభం సెంటర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

ఆయుర్వేదం ప్రజల జీవన వేదం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫార్మసిస్టు

బల్లికురవ: ఆయుర్వేదం ప్రజల జీవనవేదమని.. ఎలాంటి జబ్బులైనా అదుపులోకి తేవచ్చని అంబడిపూడి ఆయుర్వేదిక్ వైద్యశాల ఫార్మసిస్టు వీ. శేషశాయి అన్నారు. మంగళవారం కొండాయపాలెం ప్రాథమిక పాఠశాలలో ఆయుర్వేదంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జలుబు, దగ్గు జ్వరాలు, మేధాశక్తి పెంపొందించేందుకు వివిధ మందులను విద్యార్థులకు పంపిణీకి జేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బ్రహ్మయ్య, అంగన్వాడీ కార్యకర్త రాణి పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దాతలు

అద్దంకి రూరల్: మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన వెంకటరావు కుమారుడు సత్యనారాయణ ప్రసాద్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ బసవతారకం వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి రూ. 25 లక్షలు ఖర్చుఅవుతుందని వైద్యులు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న అద్దంకిలోని వివిధ సంస్థల బాధ్యులు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, మలాది శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు, అనిత, లక్కరాజు చంద్రశేఖర్, యు. దేవపాలన, వారణాసి రఘురామశర్మ తదితరులు మంగళవారం స్థానిక రోటరీక్లబ్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి చెందిన శ్రీనివాసరావుకు రూ. 6,500 నగదును అందజేశారు.

ఆశ్రమ భవన నిర్మాణానికి విరాళం



చెక్కు అందజేస్తున్న దాతలు

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న అమ్మ అనాథాశ్రమ భవన నిర్మాణానికి దాతలు మంగళవారం విరాళం అందించారు. పెంటీల ఉదయేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన భార్య వెంకటరత్నం, కుమార్తె జయశ్రీ, ఆమె భర్త రాజకుమార్‌లు రూ.25 వేల చెక్కును ఆశ్రమ నిర్మాహకుడు గుంటుపల్లి చందుకు అందచేశారు. ఈ సందర్భంగా జొన్నతాళి గ్రామానికి చెందిన శానంపూడి పుల్లారావు, ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.

ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా..



ర్యాలీ చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు



సంఘీభావం తెలియజేస్తున్న ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు

- నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి
- వైఎస్సార్ సీపీకి ప్రసన్నాంజనేయ ఆటో వర్కర్స్ యూనియన్ మద్దతు
- జగనన్న ప్రభుత్వంలోనే ఆటోవాలాలకు లబ్ధి జరిగిందన్న కార్మికులు

అద్దంకి: నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉండి పరిష్కరిస్తానని అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో వైఎస్సార్ సీపీకి ప్రసన్నాంజనేయ నేస్తం ఆటో యూనియన్ కార్మికులు మద్దతు తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల మీద వైఎస్సార్ సీపీ జెండాలు పెట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని హనిమిరెడ్డి ప్రారంభించారు. ర్యాలీలో భాగంగా బంగ్లా రోడ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈసందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ ఆటో యూనియన్‌కు సమస్యలు తలెత్తిన సమయంలో తాను అండగా ఉంటానని చెప్పారు. ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తేవాలని కోరారు. ఈర్యాలీ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు నాగిపోగు చక్రవర్తి, ఉపాధ్యక్షుడు దాసరి బుల్లెయ్య ఈర్యాలీకి సారథ్యం వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంలోనే ఆటోవాలాలకు లబ్ధి చేకూరిందన్నారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేస్తామన్నారు. అలాగు ఇక్కడ అద్దంకిలో ఎమ్మెల్యేగా హనిమిరెడ్డిని గెలిపించుకునే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ముక్త కంఠంతో పలికారు. ర్యాలీలో హనిమిరెడడ్డి ఆటో నడిపి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, ఆటోయూనియన్ కార్మికులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఈపురుపాలెం రోడ్డుకు పడిన గుంతలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలరాం

త్వరితగతిన మరమ్మతు పనులు పూర్తిచేయాలి

- ఆర్అండ్‌బీ అధికారులకు ఎమ్మెల్యే కరణం ఆదేశం

చీరాల టౌన్: ఆర్అండ్‌బీ రహదారిలో ఉన్న గుంతలు పూడ్చి త్వరగా మరమ్మతులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సూచించారు. మంగళవారం మండలంలోని ఈపురుపాలెం మార్కెట్ సెంటర్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు ఉన్న ప్రధాన రహదారిలోని గుంతలను ఆర్అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ప్రధాన రహదారిపై గుంతలు ఉండటం వలన ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా గుంతలను త్వరగా పూడ్చివేయాలని డీఈ నరసింహులను ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు అలసత్వాన్ని వీడాలని రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ డీఈ ఐసయ్య, రూరల్ ఎస్సై శివకుమార్, పార్టీ నాయకులు బిట్రా శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, గవాస్కర్, సుభానీ తదితరులు ఉన్నారు.

ప్రజల వద్దకే నాణ్యమైన కార్పొరేట్ వైద్యం



మందులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాబూరావు



ఎస్ఎల్ గుడిపాడులో రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి

కుంకలమర్రు (కారంచేడు): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు రాష్ట్ర వ్యాప్తంగా పటిష్ఠంగా నిర్వహిస్తున్నారని, పేద ప్రజలకు వారి వద్దకే వచ్చి నాణ్యమైన వైద్యంను అందించడమే ఈ పథకం లక్ష్యమని ఎంపీడీవో బీ బాబూరావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కుంకలమర్రు గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండో విడత వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడ వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, రోగులు, స్థానిక ప్రజాప్రతినిధులతోను మాట్లాడారు. రిజిస్ట్రేషన్ విభాగం నుంచి వైద్యులు పరిశీలించేంత వరకు ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదర సౌందర్య, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్ బాబు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ పీ లక్ష్మీనారాయణ, ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు, కారంచేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే జెస్సీరాణి ఆధ్వర్యంలోని వైద్య బృందం, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, స్టాఫ్‌నర్స్‌లు, ఫార్మసిస్ట్‌లు, ల్యాబ్‌టెక్నీషియన్‌లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీటతో కార్పొరేట్ స్పెషలిస్టు వైద్యులను గ్రామాలకు పంపుతున్నారని ఎస్ఎల్ గుడిపాడు, సర్పంచ్ పసల అంజలినాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. 356 మందికి వివిధ రకాల పరీక్షలు, 35 మందికి పరీక్షలు మందులు అందజేశారు. క్యాంప్‌లో వైద్యులు భానుతేజస్విని, భారతి, మమత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటరు క్లైమ్‌ల విచారణ



ఓటరు క్లైమ్‌ల విచారణపై సూచనలందిస్తున్న సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: ఓటరు క్లైమ్‌ల విచారణలో అవకతవకలు లేకుండా చేయాలని బీఎల్వోలకు నియోజకవర్గ ఎన్నికల అధికారి, చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి సూచించారు. మంగళవారం నియోజకవకర్గంలో ఉన్న 218 బూత్‌లెవల్ అధికారులకు ఓటరు క్లైమ్‌ల విచారణపై మున్సిపల్ ఓఏటీలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని చీరాల మున్సిపాలిటీ, చీరాల రూరల్, వేటపాలెం మండలాల్లో ఓటరు అర్జీలు 1635 వచ్చాయన్నారు. వీటన్నింటిని బూత్‌లెవల్ అధికారులు క్షుణ్ణంగా విచారించి అవకతవకలు లేకుండా విచారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతీ అర్జీకి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు, సాక్షుల తప్పనిసరిగా ఉండి ఎక్కడా లోటుపాట్లు లేకుండా విచారణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలను విధిగా పాటించాలని ఎన్నికల విధులకు నియమించిన బీఎల్వోలు తమకు కేటాయించిన విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, ఈసీ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్వో సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.విజయ్‌సారథి, డిప్యూటీ తహశీల్దార్ పి.సురేష్ బాబు, రీసర్వే డీటీ డీఅర్జున్, 218 బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం



ఎస్ఐను సత్కరిస్తున్న అథ్లెటిక్స్ కమిటీ జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు

చినగంజాం: విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని చినగంజాం ఎస్ఐ ఎం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కడవకుదురు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కుర్రా రామారావు అధ్యక్షత వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి 24 మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కాగా వారికి దాతలు కబడ్డీ ఆటగాడు కొండముదికి చెందిన దాసరి రామకృష్ణ, జే పంగులూరుకు చెందిన తిరుమలపురపు రవీంద్రలు వారికి క్రీడాదుస్తులు సమకూర్చారు. క్రీడాకారులకు ఎస్ఐ ఎం శ్రీనివాసరావు, హెచ్‌ఎం కే రామారావులు అందజేశారు. ఎస్ఐ క్రీడాకారులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. అనంతరం నూతనంగా చినగంజాం పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరిన ఎస్ఐను శాలువా కప్పి, పూలబోకేను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో బాపట్ల అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భోగిరెడ్డి స్వామిరెడ్డి, కార్యదర్శి మారుబోయిన వెంకటరెడ్డి, పాఠశాల పీఈటీ దేవభిక్షం, కస్తూర్బా పీఈటీ ఎస్ వాణిశ్రీ. జిల్లాల నుంచి హాజరయన పీఈటీ ఏ మాలతి, జీఎస్ఎం కుమారి, రాజు నాయక్ (శాప్ కోచ్), అనిల్ కుమార్ (కోచ్), పలపట్ల గోపిచంద్ రెడ్డి, పీ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికయిన క్రీడాకారులు..

బాలురలో.. బీ రామస్వామి నాయక్ (బేస్తవారిపేట), రవితేజ నాయక్ (యర్రగొండపాలెం), బీ మణికంఠ (యర్రగొండపాలెం), ఆర్ శివకుమార్ నాయక్ (యర్రగొండపాలెం), ఎస్ జనార్దన్ (మార్కాపురం), పీ ఆరుణ్‌కుమార్ (ఒంగోలు), వై హేమంత్ (ఒంగోలు), జీ సాయి అభినవ్ రెడ్డి (ఒంగోలు), జీ అనిల్ కుమార్ (చీరాల), వీ మోషే (చినగంజాం), సాయి ఫణీంద్ర (ఒంగోలు), వీ పూర్ణచంద్రరావు (చీరాల), యశ్వంత్‌రాజు(చీరాల), రాధాకృష్ణ (చినగంజాం).

బాలికలలో.. బీ హాసిని ప్రియదర్శిని (ఒంగోలు), బీ ప్రజ్ఞ (ఒంగోలు), ఎం లక్ష్మి వర్షిత (ఒంగోలు), కే దుర్గా భవాని (ఈపూరుపాలెం), డీ సింధు(కడవకుదురు), ఎం జెస్సీ (నందిపాడు), ఎన్ లీలా ప్రసన్న (బాపట్ల), పీ బ్యూలా (బాపట్ల), లీలా ప్రవల్లిక (ఖాజీపాలెం), వినీత (చీరాల)లు ఎంపికయ్యారు.

సొసైటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

యద్దనపూడి: యద్దనపూడి సొసైటీకి నూతనంగా నియమితులైన సంఘ అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడిగా చింతపల్లిపాడు గ్రామానికి చెందిన గోరంట్ల సాంబశివరావు, డైరెక్టర్లుగా మానుకొండ శ్రీనివాసరెడ్డి, గుంజి పుల్లారావు నియమితులయ్యారు. తమపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ రైతులకు మేలు జరిగేలా చూస్తామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వేణుబాబు, మువ్వల రాంబాబు, జంపని కోటిసుబ్బారాయుడు, గోరంట్ల పోతురాజు, శ్రీనివాసరావు, కర్లపూడి సుధాకర్‌రావు, పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం విజయవంతం చేయాలి



ఏర్పాట్లు పరశీలిస్తున్న పీడీ

బల్లికురవ: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గృహ నిర్మాణశాఖ పీడీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి జేవీఎస్ఆర్ కేవీ ప్రసాద్ కోరారు. మంగళవారం కార్యక్రమం నిర్వహించే ఉన్నత పాఠశాలలో వసతులను ఆయన పరిశీలించారు. బుధవారం బల్లికురవ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీడీ కోరారు. పరిశీలనలో తహశీల్దార్ ఎం సుభద్ర, ఎంపీడీవో హనుమారెడ్డి, ఏవో ఎస్‌వీపీ కుమారి, పాల్గొన్నారు.

మౌలిక వసతుల పరిశీలన



నివేదిక తయారు చేస్తున్న సీఈఓ జాలిరెడ్డి

చినగంజాం: మండలంలోని కడవకుదురు గ్రామంలో మంగళవారం గ్రామదర్శిని కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ సీఈవో జాలిరెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన కడవకుదురు సచివాలయ పరిధిలోని ప్రభుత్వశాఖలకు సంబంధించిన పలు అంశాలపై పరిశీలన చేశారు. ముందుగా జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం పాఠశాలలోని వసతులు గురించి, వసతుల లేమి గురించి ఆరా తీశారు. అనంతరం సచివాలయం 1,2లను సందర్శించి మౌళిక వసతులను గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీటన్నింటికి సంబంధించిన నివేదికను తయారు చేసి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో యూబీ వరప్రసాద్, ఈఓపీఆర్డీ ఎన్ వేణు, గ్రామ సర్పంచ్ జీ శివకుమారి, కార్యదర్శి ఎం సూర్యనారాయణ, ఏపీఎం అంజిబాబు, ఏపీఓ లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



పోలీసు స్టేషన్ వద్ద ఉంచిన ట్రాక్టర్లు

వేటపాలెం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జీ సురేష్ మంగళవారం తెలిపారు. పందిళ్లపల్లి నుంచి బైపాస్ రోడ్డు మీదుగా అక్రమంగా ఇసుక తరస్తున్న ట్రాక్టర్లను అనుమతి పత్రాలు చూపించమని అడగ్గా వారి వద్ద ఏటువంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను స్టేషన్‌ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



బద్దిగం విద్యాధర్‌రెడ్డి | కాసు వేణువర్ధన్‌రెడ్డి | తగిరస రోహిత్

పర్చూరు (చినగంజాం): జాతీయ స్థాయిలో ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో పర్చూరు డ్రీమ్జ్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. బద్దిగం విద్యాధర్ రెడ్డి 98.49 శాతం, కాసు వేణువర్ధన్ రెడ్డి 97.92 , తగిరస రోహిత్ 96.62, మందారపు సంజన 94.86, పులి మౌనిక 94.09, రావి సిరి చౌదరి 93.84, తిరుమలశెట్టి సాయి చంద్రిక 93.33, షేక్ సైదా వలి 91.26, కటికి ఆకాష్ 90.94. పూల సుభాషిణ 90.69 శాతలు సాధించినట్లు స్థాపించిన అనతి కాలంలో జాతీయ స్థాయిలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ పేర్ని సతీష్ చంద్ర తెలిపారు. ఇంతటి ఘన విజయానకి కారకులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యాసంస్థల అధినేత పేర్ని రాధాకృష్ణ అభినందనలు తెలియజేశారు.

పేదలకు అన్నదానం

చీరాల రూరల్: ఆర్యవైశ్య సేవా ట్రస్టు, సోషల్ సర్వీస్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు, న్యాయవాది ఇమ్మడిశెట్టి గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో సేవాగుణం దాగి ఉంటుందని ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయడం ద్వారానే మనలో ఉన్న దానగుణం బయటకు వస్తుందని చెప్పారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం



కళ్లజోళ్లను అందిస్తున్న సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి కుటుంబంలోని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపాలెం సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీవో యూబీ వరప్రసాద్, ఈఓపీఆర్డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి సందర్శించి అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వైద్యశిబిరంలో వైద్యాధికారులు ఎస్ విజయభాస్కర్, పీ సాయిశ్రీచరణ్, ఎస్ సుధాకర్, ప్రత్యేక వైద్యనిపుణులు ఎస్ నాగ సుబ్రమణ్యం, కే లక్ష్మీతిరుపతమ్మలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలరోజులకు సరిపడా మందులు అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఎస్ బేబి, సూపర్‌వైజర్‌లు చిరంజీవి, ఉల్దారాణి, ఎంఎల్‌హెచ్‌పీలు మురళి, మహేష్, 104 డీఈఓ పొదిలి రాఘవ, పంచాయతీ కార్యదర్శి కే బాబురావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఆమంచి పర్యటన

మార్టూరు: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ పాల్గొంటారని పర్చూరు పార్టీ కేంద్ర కార్యాలయం వర్గాలు తెలిపాయి. ఉదయం 10 గంటలకు బొల్లాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తారని 11:30 గంటలకు మార్టూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. మధ్యాహ్నం చిమ్మిరిబండ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం సీసీ రోడ్లను ప్రారంభిస్తారని, అధికారులు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని వారు కోరారు.

జనం గుండెల్లో సీఎం జగన్

- నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి



ప్రజలకు నమస్కరిస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): జనరంజక పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి జనం గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి సంతమాగులూరు మండలంలోని చవిటిపాలెం గ్రామంలో పల్లెపల్లెకు హనిమిరెడ్డి అన్న కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోకి వచ్చిన హనిమిరెడ్డికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ అందుతున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని తిరిగి ప్రతి ఒక్కరిని కలుసుకుంటానన్నారు. తనపై ఉన్న నమ్మకంతో అద్దంకికి పంపించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి, మీఅందరి సహకారంతో అద్దంకిలో గెలిచి ఆయనకు బహుమతిగా అందజేయాలన్నారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయమని అడిగే దమ్ము ఒక్క జగనన్నకే ఉందన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. బల్లికురవ ఎండీయూ ఆపరేటర్లు హనిమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.